నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ 1
సోమవారం | జనవరి 01, 2024 | www.navatelangana.com

ప్రజా పలన పకడ్బందీగా నిర్వహించాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్

నవతెలంగాణ- బాలానగర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన పకడ్బందీగా నిర్వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు .ఆదివారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన ఉడిత్యాలలో జరిగే ప్రజాపాలనకు అధికారులు హాజరై ప్రజల వద్ద అర్జీ పత్రాలను స్వీకరించాలని ఆయన కోరారు. గ్రామం చాలా పెద్దది కనుక అధికారులను ఎక్కువ నియమించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పనులను ఆశితాచి అవసరమున్న చోట టిక్ చేస్తూ కొత్త రేషన్ కార్డులను చేర్పించే విధంగా అధికారులు ప్రజలకు తెలియజేపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మండలంలో ఇప్పటికే కొన్ని గ్రామాలు గ్రామసభలు పూర్తయ్యాయని మరికొన్ని గ్రామాలలో ఆయా తేదీలలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండేందుకే కాంగ్రెస్ పార్టీ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల్ని గ్రౌండ్ లేవల్ లో తెలుసుకొని వాటి పరిష్కారించేదుకు కృతనిశ్చయంతో ఉన్నాం అని ఆయన చెప్పారు. ప్రతి వార్డు లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో ముఖ్య మంత్రి గారి మహబూబ్ నగర్ పర్యటన ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారి తో మాట్లాడి జిల్లాకు అధిక నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, 31 వ వార్డు ఇంచార్జ్, అసెంబ్లీ మైనారిటీ కోఆర్డినేటర్ షాఫైసల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, అవేస్, పి.సాధిక్ , అబ్దుల్ అలీం, జహీర్, అలీం, ఖలీద్, ఇమ్రాన్, సమీర్, హమీద్, చోటు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో కేకులకు బలే గిరాకి

- కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధమైన యువత

నవతెలంగాణ - తిమ్మాజిపేట

2023 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2024 నూతన సంవత్సరం వేడుకలను జరుపుకునేందుకు యువత సిద్ధమయ్యారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలో బేకరీ షాపులు కేక్లను విక్రయిస్తుండగా కొనుగోలు చేసేందుకు చిన్న పిల్లలు యువత తరలివచ్చారు. అర్ధరాత్రి 12 గంటల దాటగానే తమ తమ ఇండ్లలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు చిన్న పిల్లలు మహిళలు యువత కేకులను కొనుగోలు చేస్తున్నారు. తిమ్మాజిపేటలో మూడు బేకరీ షాపులు ఉండగా దుకాణాలు ఉండగా కొందరు గిరిజన యువకులు మైనార్టీ యువకులు జడ్చర్ల మహబూబ్నగర్ పట్టణాలలో కేకులను కొనుగోలు చేసి తిమ్మాజిపేటలో స్టాల్స్ ఏర్పాటు చేసి కేకులను ప్రజలకు విక్రయిస్తున్నారు. నిన్నటి వరకు నార్మల్ కేక్ కిలో 250 నుండి 300 రూపాయలు వరకు అమ్మిన బేకరీ దుకాణం దారులు నేడు నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా అరకిలో 130 రూపాయలు తీసుకోవడం గమనారం కొందరు గిరిజన యువకులు మైనార్టీ ఒక్కలు కేకులను తీసుకొచ్చి ప్రజలకు ఎక్కువ ధరలకు విక్రయించి తమకు కొంత ఉపాధి చూసుకున్నారు. అదేవిధంగా చికెన్ దుకాణాల ఎదుట చికెన్ కొరకు వివిధ గ్రామాల నుండి మండల కేంద్రం తిమ్మాజిపేటకు తరలివచ్చారు. నిన్నటి వరకు విక్రయించిన చికెన్ దుకానందారులు ఆదివారం మరో 20 పెంచి కిలకు 200 రూపాయల చొప్పున చికెన్ విక్రయించారు. చికెన్ ధరలు పెరగడంతో కొంతమంది చికెన్ దుకాణం దారులను రేట్ల పెంపుపై ప్రశ్నించారు. చేసేదిలేక చికెన్ కొనుగోలు చేసి వెళుతున్నారు. తిమ్మాజిపేటలోని ఉన్న రెండు మద్యం దుకాణాల దగ్గర మద్యం కొనుగోలు చేసేందుకు మద్యం ప్రియులు వచ్చారు. మద్యం దుకాణం పరిసర ప్రాంతం మద్యం ప్రియలతో కిటకిటలాడుతుంది..

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ- జడ్చర్ల

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.

జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి గారి జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలు, అభిమానులు, నాయకులు కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఆపదలో ఉన్నవారికి అత్యవసరం సమయంలో రక్తం అవసరమైనప్పుడు రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడవచ్చు, ప్రమాదంలో రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ జరిగినప్పుడు అత్యవసరంగా రక్తం అవసరం పడుతుంది ఆ సమయంలో కావాల్సిన రక్తం దొరకదు కాబట్టి ఇలాంటి సమయంలో రక్తదానం చేసి ప్రమాదంలో గాయపడిన వారికి ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారు అలాగే జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారు. రక్తదానం చేసిన వారిలో పెద్ది బాలకృష్ణ, జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామ యువకులు చాకలిగిరి, వడ్ల గిరి ప్రసాద్, మానక రాజు, నర్సింలు, ఖానాపూర్ శ్రీకాంత్ రెడ్డి, బొక్కరాఘవేందర్, లు పాల్గొనడం జరిగింది.రక్త దానం చేసి ప్రమాదంలో ఉన్న వారిని కాపాడాలని అన్నారు.

కొత్త ఏడాది.. కొంగొత్త ఆశలు



కొత్త ఏడాది అనగానే మనకు కొంగొత్త ఆశలు చిగురిస్తాయి. మనకు కొత్త ఏడాదిలో అనేక కొత్త వస్తువులు మన ముందుకు వస్తాయి. 2023 పోయి 2024కు వస్తోంది. పాత క్యాలండర్ స్థానంలో కొత్తది, నూతన డైరీల ఆవిష్కరణ, ప్లానర్‌తో మనం నూనత ఏడాదికి స్వాగతం పలుకుతాం. ఇవన్ని మనకు కనిపించేవి. కాని ఇంతకు మించి కనిపిపించని అనేకం మనకు దర్శనమిస్తాయి. అనేక సమస్యలు వాటిని అదిగమించే తీరు సొంతింటి కల, కొత్త కంపెనీల నిర్మాణం తధితర అనేక ఆశలను వచ్చే ఏడాది మనకు రేకెత్తిస్తోంది. పాత తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ... కొత్త ఏడాదికి స్వాగతం తెలపడానికి ప్రధానంగా యువత, విద్యార్థులు, మహిళలు, వృద్దులు , ఉద్యోగస్తులు సిద్దం అవుతున్నారు.

- స్వాగతం పలుకుతున్న సమస్యలు
- ఆనందంతో కలిసి సాగతిద్దాం
- కాలచక్రంతో పరుగిడుతున్న మనిషి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొత్త ఏడాదిలో మనకు అనేక సమస్యలు దర్శనమిస్తాయి. వాటిని నివృత్తి చేసుకోవడానికి పడే పాట్లు చెప్పనలవి కాదు. ప్రధానంగా విద్యార్థులయితే చదువుల్లో ర్యాంకుల పంట పండాలని కలలు కంటారు. ఉద్యోగస్తులయితే ప్రమోషన్లు రావలనుకుంటారు. ఇక ఉన్నత చదువుల అడ్మిషన్లు, జాబ్ ఇంటర్వ్యూలు, ఇతర దేశాల వీసాలు, పెళ్లిల సంబందాలు నచ్చిన అమ్మాయితో నిశ్చితార్థం,ఇలా అనేక విషయాలలో పట్టుదలతో పనులు మొదలు పెడతారు. ముఖ్యంగా కంపెనీల నిర్వహణ, ఫైనాన్స్‌ల ఏర్పాటు, వ్యాపారాల ప్రారంబం వంటివి చేసి అధిక లాభాలతో ఈ ఏడాది మంచి చేకూరాలని కలలు కంటారు.

మిత్రులతో సందడి : కొత్త ఏడాది వచ్చిందంటే చాలు మిత్రులతో సందడి చేస్తారు. డిసెంబరు 31 అర్ధ రాత్రి వరకు కబుర్లు చెప్పుకుంటూ.. గత ఏడాది తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని నవ్వుకుంటారు. కొందరయితే శీతల పానీయాలను సేవిస్తూ... మరికొందరు మద్యానిక ప్రధాన్యత ఇస్తారు.ఇక అర్ధ రాత్రి దాటగానే నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ... కేకులు కట్ చేసి కేరింతలు కొడుతారు. ద్విచక్రవానాలతో స్వారీలు చేస్తూ.. ఆనందంతో గడుపుతారు.

అలంకరణలతో : నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ..అనేక మంది తమ కార్యక్రమాలవైపు దృషి సారిస్తారు. ముఖ్యంగా కంపెనీలు కార్యాలయాలను



తిమ్మాజిపేటలో..

మిరిమిట్లు గొలిపే లైట్లతో అలంకరిస్తారు. అనేక చోట్ల డీజేలతో ఆటలు పాటలతో యువత విద్యార్థులు కొత్త ఏడాదికి స్వాగతం చెప్పడానిక సిద్దంగా ఉంటారు. ఈ ఏడాది మాకు మంచి జరగాలని మనుస్ఫూర్తిగా కోరుకుంటూ.. పట్టుదలతో కార్యాచరణ మొదలు పెడతారు.

కేక్‌లు, స్నాక్స్‌లు : నూతన ఏడాదికి తీపి పధార్థాల పంపిణీతో స్వాగతం పలుకుతారు. ముఖ్యంగా అర్ధరాత్రి దాటం గానే కేక్‌లు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటారు. శాఖాహారులు తీపితో వంటలు చేస్తే... మాంసాహారులు బిర్యానితో పాటు అనేక వంటలు చేసి తింటూ...ఆనందంగా కుటుంబ సమేతంగా కాలం గడుపుతారు. ఎవరైనా సరే... పాత ఏడాదిలో విచ్చిన కష్టాలు తిరిగి ఎదురు కావద్దని కోరుకుంటారు.



మద్యం దుకాణం వద్ద మద్యం కొనుగోలు చేస్తున్న మద్యం ప్రియులు

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

పాలకులు కొత్త ఏడాదిలో ప్రజాసమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలి. ముఖ్యంగా గత ఏడాదిలో రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, కంపెనీ కార్మీకులు కష్టాలో ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పాలనలో వ్యవహరించనట్లుగా గాకుండా పాలకులు పారదర్శకంగా పనులు చేయాలి. ఈ ఏడాదిలో అధికారంలో వచ్చిన ప్రభుత్వం వెంటనే రుణమాఫితో పాటు రైతుబందు, సొంతి కలతో పాటు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతున్నాను.

సూర్య ప్రతాప్‌గౌడ్,
ఎంపిపి పెద్దకొత్తపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి.

- ఎస్సై డీ.లెనిన్

నవతెలంగాణ - ఊరుకొండ



నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో వినోదం విషాదంగా మారకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఊరుకొండ ఎస్సై లెనిన్ కోరారు. ఆదివారం ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని.. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు పాటించి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ, బైకులను షేక్ డ్రైవింగ్ చేస్తూ, తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డీజేలు పెట్టి డ్యాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు నష్టపరిహారం కట్టాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, అసభ్య ఫొటోలు, అసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12 గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి కేసు నమోదు చేసి జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఒక్క రోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని కోరారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ పోలీసులకు సహకరి ంచాలన్నారు. ఫామ్ హౌస్ లు రిసార్ట్స్ తదితర ప్రాంతాలలో విచ్చలవిడిగా మ్యూజికల్ నైట్, తదితర ఈవెంట్స్ కు ఇప్పటివరకు ఏలాంటి అనుమతి ఇవ్వలేదని ఎస్సై తెలిపారు.

నూతన సంవత్సరానికి పెరిగిన మద్యం అమ్మకాలు

- 11 గంటల వరకే 4.70 కోట్లు అమ్మకాలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట



లిక్కర్ కాటన్ లోడ్ చేస్తున్న కార్మికులు

నూతన సంవత్సర వేడుకలకు మద్య అమ్మకాలు భారీగా పెరిగాయి. గత సంవత్సరం కంటే ఈసారి 65శాతం అమ్మకాలు పెరిగాయని డిపో అధికార వర్గాలు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తిమ్మాజిపేట, కడుకుంట్లలోని తెలంగాణ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ గోదాంల నుంచి దుకాణాలకు దుకాణం దారులు మద్యం భారీగా కొనుగోలు చేశారు. శనివారం రాత్రి పొద్దుపోయే వరకు లిక్కర్ అమ్మకాలు కొనసాగాయి. అలాగే ఆదివారం డిసెంబర్ 31 కావడంతో మద్యాన్ని గోదాం నుండి మధ్యాహ్నం తీసుకెళ్లారు. కేవలం తిమ్మాజిపేట మద్యం గోదాం నుంచి 13.24 కోట్ల విలువైన మద్యం అమ్ముడు పోయాయి, 13 వేల లిక్కర్ కాటన్లు 16400 బీర్ కాటన్లు అమ్ముడుపోయాయి. అలాగే ఆదివారం 11 గంటల వరకే 4.70 కోట్ల మద్యం సేల్ అయ్యాయి. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఒక్క నెల లిక్కర్ 34 శాతం పెరుగుగా బీరు 31 శాతం పెరిగాయి. ప్రభుత్వం మరింత ఆదాయం పెంచుకునేందుకు ఆదివారం కూడా మధ్యాహ్నం వరకు డిపో అధికారులు మద్యం అమ్మకాలు చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే జనంపల్లి జన్మదిన వేడుకలు



జడ్చర్లలో..





రాజాపూర్‌లో..

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు నాయకులు ,కార్యకర్తలు సంతోషంతో కేక్ కట్ చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్యనే ఉంటూ అంచలంచలుగా ఎదగాలని మంత్రి పదవి పొందాలని ఆకాంక్షిస్తూ. సంతోషంతో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామ యువకులు చాకలి యాదగిరి, వడ్ల గిరి ప్రసాద్, మానక రాజు, నర్సింలు, యాట యాదయ్య, ఖానాపూర్ శ్రీకాంత్ రెడ్డి, మూడో వార్డు బోక్క రాఘవేందర్, గుడిగానీ పల్లీ ప్రశాంత్ రెడ్డి, లు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి. వెంకటేశ్వర రెడ్డి , వెంకట్ రెడ్డి,వెంకట్ నాయక్ , రఫిక్, భాస్కర్ నాయక్, గోపాల్ నాయక్ పాటు మండలానికి చెందిన పలువురు సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు అధిక సంఖ్యలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

రాజాపూర్ : జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారి జన్మదిన వేడుక పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారి జన్మదిన వేడుకల్ని కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..



మిడ్జిల్‌లో..

మిడ్జిల్ : జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. సందర్భంగా మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని మాట్లాడుతూ , గత పది సంవత్సరాల నుండి జడ్చర్ల నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసి తొలిసారిగా ఎన్నికైన అనిరుద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి బాధ్యత కార్యకర్తలు అందరి పైన ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను అమలు చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, మల్లికార్జున రెడ్డి, సాయిలు, భాస్కర్ నాయక్, జాంగిర్, వెంకటయ్య, శ్రీధర్, ఉస్మాన్, కృష్ణ యాదవ్ శ్రీశైలం, అశోక్ ,భాస్కర్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారి జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఆదివారం రోజున జడ్చర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశిస్తూ జడ్చర్ల శ్రీ సతేశ్వర ఆశ్రమంలో రాజాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం మహేందర్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, గణేష్, శివ, కుమార్, వెంకీబాబు, చిన్నకేశవులు, తిరుమల్లేష్.

ఊరుకొండ : జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఊరుకొండ మండల కేంద్రంలోని జడ్చర్ల - కల్వకుర్తి ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ మండల నాయకులు కేక్ కట్ చేసి స్వీటు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేస్తున్న జనంపల్లి అనిరుద్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని.. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, వీరెడ్డి పర్వత రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వీరస్వామి మాదిగ, గోపీనాయక్, కృష్ణారెడ్డి, పోలే చంద్రయ్య, దుబ్బ మల్లేష్, కృష్ణయ్య, అషు, మనోహర్ రెడ్డి, వెంకటయ్య, కంఠం రాములు, సమ్మీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ఊర్కొండలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి

నూతన సంవత్సర శుభాకాంక్షలు



వనపర్తిరూరల్ : 2024 సంవత్సరంలో అడుగీడుతున్న తరు ణంలో ఉన్నత లక్ష్యాలు, ఉన్నత ఆలోచనలను వనపర్తి జిల్లా ప్రజలు నెరవేర్చుకోవాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలి పారు. ముఖ్యంగా విద్యార్థులు ఇష్టంగా చదువుతూ చదు వులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా అంకితభావంతో చదివి వనపర్తి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కోరారు.

ఘనంగా దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి జన్మదినం



ఆత్మకూరు : అమరచింత పట్టణానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది, మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత రెండు రోజుల నుంచి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఆదివారం ఆత్మకురు, అమర చింత పట్టణాలలో ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే అమరచింత పట్టణంలోని డీఎంఆర్ఎం వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ, వృద్ధులకు దుపట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సౌజన్య రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ కే. నాగరాజు గౌడ్, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.ఎస్. రత్నం, అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్,అమర చింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విష్ణు, షేక్ అహ్మద్,రాజన్న, మహిపాల్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



ఆత్మకూరు : కేవీపీఎస్ కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో అమ౦చింత మండల కేంద్రంలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ శ్యాంసుందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా శ్యామ్సుందర్ ఆధ్వర్యంలో పేదలు, వికలాంగులు ,వితంతువులకు వందమందికి చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఉచిత దుస్తుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ శ్యాంసుందర్ ,కే రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతి, ఎఫ్ఎల్ఎన్ పద్ధతులను ఉపసంహరించుకోవాలి : టీఎస్ యూటీఎఫ్



వనపర్తి రూరల్ : విద్యారంగంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఉన్నతి, ఎఫ్ఎల్ఎన్ ,ఎఫ్ఆర్ ఎస్ విధానాలను ఉపసంహరించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డీ. కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా రంగంలో తెచ్చిన విధానాలతో ఉపాధ్యాయులపై అదనపు భారం పడు తుందని, విద్యార్థులకు సకాలంలో పాఠ్యాంశాలు పూర్తి చేయడం తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, రోజు పాఠ్యప్రణాళికలు, టీచింగ్ డైరీలు రాయడం, వలన అనుకున్న స్థాయిలో పాఠ్యాంశాలు పూర్తికావడం లేదని అన్నారు. దీంతో పాటు ఎఫ్ఆర్ఎస్ మరో ఇరవై నిమిషాలు సమయం వృథా అవుతుందని అన్నారు. ఇలాంటి వృథా సమయంతో ఆశించిన ఫలితాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆగిపోయిన బదిలీలు, పదోన్నతులను వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని, ఆయా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల కోసం మెగా డీఎస్సీ ప్రకటించాని, అందాకా విద్యా వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రామానుగౌడ్, బీ.వెంకటేష్, తిమ్మప్ప, హను మంతు ,మురళి, లక్ష్మణ్ గౌడ్,వెంకటయ్య వెంకటేష్, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో .. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐదవ వార్డు ఇందిరా కాలనీ దళితవాడలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు సీ.చందర్ , ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి పా ల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు , ఓబీసీ పట్టణ అధ్య క్షుడు ముంబై మన్నెంకొండ రేవల్లి , మండల అధ్యక్షులు పర్వతాలు , ఆదిత్య , మురళి , శశాంక్ , సాగర్ , మాధవరెడ్డి , సత్యం పాల్గొన్నారు.

కోదండరాంకు విద్యాశాఖ మంత్రి పదవీ ఇవ్వాలి

- జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా



వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, విద్య వేత్త ప్రొఫెసర్ కోదండరాంకు విద్యాశాఖ మంత్రి పదవీ ఇవ్వాలని జనసేన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రథసారథి విద్యావేత్త ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ కోదండరాంకు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని, పదేళ్ల కేసీఆర్ పాలనలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని అన్నారు. ఇలాంటి తరుణంలో ప్రాథమిక ,ఉన్నత విద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు విద్య వ్యవస్థ పైన అవగాహన ఉన్న కోదండరాంను మంత్రిగా నియమిస్తే ప్రభుత్వ విద్యను కాపాడుకోవచ్చునని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడి లేని గ్రామ పంచాయతీ ఉండొద్దన్న లక్ష్యం నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని విద్యాహబ్‌గా తీర్చిదిద్దే సత్తా సామర్థ్యం ఉన్న ఆయనకే విద్యాశాఖ మంత్రి పదవీ ఇచ్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని మరింత పెంచాలని కోరారు.

సింగోటం - గోపాల్దిన్నె లింకు కెనాల్‌ను..

ఏడాదిలోగా పూర్తి చేస్తాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు





వీపనగండ్ల : సింగోటం – గోపాల్దిన్నె లింకు కెనాల్‌ను ఏడాదిలోగా పూర్తి చేసి, ఉమ్మడి మండల రైతులకు నీరందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ మౌలాలీ పాఠశాలకు ప్రహరీ, సీసీ రోడ్లు, తుమ్మలచెరువుకు నీటి సౌకర్యం, పేదలకు ఇండ్లు ,పింఛన్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్పంచ్ చెప్పిన సమస్యలను గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన రోడ్లను కూడా మంజూరు చేయిస్తానని, ఇండ్లు , రేషన్ కార్డులు, పింఛన్లు తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ పథకాల్లో, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం రూ.10 లక్షలు అమలు చేయడం జరిగిందన్నారు. మిగతా గ్యారెంటీలన్ని దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందవద్దని అన్నారు . అన్ని ఒకేసారి పథకాలను అమలు చేయడం సాధ్యం కాదని, గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేయడం జరిగిందని, రూ.20వేల కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, అయినా ప్రభుత్వం చెప్పిన మాటకు కట్టుబడి పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో తన హయంలోని ఉమ్మడి మండల రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత నీరు అందించే లక్ష్యంగా సింగోటం – గోపాల్దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ కు రూ.150 కోట్లు ప్రతిపాదనలు పంపి మంజూరు చేయడం జరిగిందని, గత పాలకులు పనులు పూర్తి చేయలేకపోవడంతో రైతులకు నీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. అయినా కాల్వ పనులు పూర్తి చేయడానికి భూ సేకరణ, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, కనీసం ఏడాది లోపు లింకు కెనాల్‌ను పూర్తి చేసి రైతులకు శాశ్వత సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే డాక్టర్లు ఎంబీబీఎస్ చేసిన వారే ఉంటారని అన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు తమకు ఏ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ పథకం వర్తిస్తుందో తెలుసుకొని వెళ్లి అడ్మిట్ కావాలని అలా కాకుండా ఎవరో చెప్పారని వెళ్లి ఆస్పత్రికి వెళ్లి చికిత్సలు చేసుకోవడం వల్ల అప్పుల పాలవుతున్నారన్నారు. కొల్లాపూర్ లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని, మీకేమైనా ఆరోగ్య సమస్యలుంటే అక్కడికి వెళ్లి వారికి చెబితే వారు ఏ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ వర్తిస్తుందో ఆ హాస్పిటల్‌కు వెళ్లమని చెప్పడం జరుగుతుందన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో భూ సమస్యలు, తదితర సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు అధికారులు డబ్బులు అడుతుతున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందని, అలాంటి అధికారులుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో 15 రోజుల్లో గ్యాస్ కనెక్షన్ లేని ఇల్లు ఉండకూడదని అందరికీ కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. సంగినేనిపల్లి గ్రామంలో కోటి పది లక్షల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం అవినీతి అక్రమాలు పాల్పడడం జరిగిందని, ఆస్పత్రికి వెళ్లకుండానే ట్రీట్మెంట్ జరిగినట్లు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ సంచిత్ గం గ్వార్ ఆదేశించారు. సంగినేనిపల్లి గ్రామం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయం చేయాలని, కక్ష పూరితంగా వ్యవహరించ కూడదని గాంధీయ పద్ధతిలో స్ఫూర్తితో సంగినేనిపల్లి ప్రశాంతంగా ఉండాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటికీ తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలీ పలువురు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ , జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, గోపాల్దిన్నె సర్పంచ్ విజయకుమార్, వల్లభాపురం సర్పంచ్ రవీందర్ రెడ్డి, వల్లభా పురం తండా సర్పంచ్ అంజయ్య నాయక్, సంపత్రావుపల్లి సర్పంచ్ రామేశ్వరరావు , జెడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, , తుంకుంట సింగిల్విండో చైర్మన్ రామన్ గౌడ్, ఎంపీడీవో కథలప్ప, ఏపీవో శేఖర్ గౌడ్, పీఆర్డీ చెన్నయ్య, ఏ ఈ వరుణ్ తేజ్, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, గ్రామస్తులు చిన్నారెడ్డి ధనుంజయుడు, మీసాల మోహన్, రాముడు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ కళాశాల మంజూరు చేయాలని వినతి



వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామానికి ఇంటర్ బాలికల ఒకేషనల్ కళాశాల మంజూరు చేయాలని కల్వరాల నరసింహ ఆధ్వర్యంలో గ్రామ యువకులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి చదివిన తర్వాత ఉన్నత విద్యకు బాలికలు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వరాళ్ల గ్రామానికి చుట్టుపక్కల 7, 8 గ్రామాల నుంచి బాలికలు ఉన్నత విద్య అభ్యసించడానికి వస్తుంటారని, గ్రామంలో ఇంటర్ బాలికల లోకేషన్ కళాశాల ఏర్పాటు చేయడానికి అన్నీ వసతులు ఉన్నాయని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ కల్వరాళ్ల గ్రామం విద్యపరంగా మంచి గుర్తింపు ఉందని కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వరాల గ్రామ యువకులు దయాకర్, సుధాకర్, కురుమయ్య, శ్రీకాంత్, భరత్ చారి, మహేష్, అరవింద్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి..

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వీపనగండ్లలో వివాహ శుభకార్యానికి వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ , పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు అందర్నీ పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ జీవిత బీమా పది లక్షలు , ఆరోగ్య బీమా ఐదు లక్షలు ఉద్యోగ నియామకాల్లో పే స్కేల్ ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు, సీఆర్పీలు వెంకటేష్, నాగరాజు, గోపాల్ ,రాములు, రాజా శేఖర్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో లేడీస్ కార్నర్ దగ్ధం



- ఆదుకున్న గౌడ సంఘస్తులు
- ఆదరించాలని రోధిస్తున్న యజమాని

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో పాత ఎల్ఐసీ భవనం ప్రక్కన దీపిక లేడీస్ కార్నర్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో ఆ షాపులోని మొత్తం వస్తూవులు దగ్ధమై దాదాపు రూ.10 లక్షల విలువ చేసే సామాగ్రీ, దుస్తులు బియ్యం కాలిపోయాయని షాపు యజమాని స్వప్న వివరించారు. ఈ షార్ట్ సర్క్యూట్ కారణంగా తమ జీవితాలలో చీకటి నిండాయని, ఏ ఆధారం లేని తనకు జీవితం ఎలా గడుస్తుందని రోధించారు. తోడుకు కనీసం భర్త కూడా లేకపోవడంతో ఆమె రోదన ఆ ప్రాంత ప్రజలను కలిచివేసింది . ఆమెకు 16 సంవత్సరాల మణిదీపిక పదవ తరగతి చదువుతుందని, ఆరు సంవత్సరాల హర్ష అనే బాలుడు ఉన్నాడని వారి చదువులు ఏ విధంగా చదివించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని, ఎవరైనా ఆర్థికంగా సహాయం చేయాలనుకునేవారు 8978497237కు ఫోన్ పే గూగుల్ పే చేస్తే బాగుంటుందని బోరున విలపించింది. ఈ సంఘటన చూసి చెల్లించినటువంటి గౌడ సంఘం నుంచి పదివేల ఆర్థిక సహాయం అందజేసి ఇంకా గౌడ సంఘాల నుంచి మరింత సహాయం అందించేందుకు తోడ్పాటు చేస్తామని ధైర్యంగా పిల్లలను చదివించుకుంటూ ముందుకుళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఆమెకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయ కులు జనార్దన్ గౌడ్ కృపాదానం గౌడ్ వెంకటయ్య గౌడ్ నరేందర్ గౌడ్ రాజా గౌడ్ రామన్ గౌడ్ కృష్ణయ్య గౌడ్ ఉపేందర్ గౌడ్ కుమార్ గౌడ్ వార్డు కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



పార్టీ పటిష్టతకు కృషి చేద్దాం : మాజీమంత్రి



వనపర్తి రూరల్ : పార్టీ పటిష్టతకు కృషి చేద్దామని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో పట్టణ అభివృద్ధి పై కౌన్సిలర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేద్దామని , అందరం కలిసికట్టుగా పనిచేయాలని కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడదామని అన్నారు. ప్రజలకు జవాబుదారీగా బాధ్యతగా పని చేద్దామని మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులను యుద్ధ ప్రతి పాదికన పూర్తి చేయాలని అన్నారు. మంజూరు చేయించిన నిధులు వినియోగిస్తూ అభివృద్ధి కొనసాగే విధంగా కౌన్సిల్ కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమకు అండగా నిలుస్తూ కేవలం 1.7శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, ఉత్సాహంతో ప్రజా సేవకు అంకితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ , వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , పార్టీ అధ్యక్షులు పల్సర్ రమేష్ గౌడ్ , మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ , ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి , కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ , భువనేశ్వరి ,పీ. మహేష్, పాకనాటి కృష్ణ , కంచరవి, నక్క రాములు, జంపన్న , భాషా నాయక్ , తిరుమల్ , ఎల్ఐసి కృష్ణ, ప్రేమ్ నాథ రెడ్డి , రమేష్ నాయక్ , వినోద్ , రహీం, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు తగ్గుముఖం : ఎస్పీ రక్షిత కే మూర్తి



వనపర్తిరూరల్ : జిల్లాలో మహిళలపై జరుగుతున్నటువంటి నేరాల సంఖ్య తగ్గుముఖం కావడంలో తోడ్పాటు అందించిన షీ టీం బృందాలు చేసిన కృషి ఎంత గానో దోహదపడిందని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యా లయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ జిల్లా వార్షిక నేర నివేదిక వివరాలను వెల్లడించారు. ఈ సంవత్సరంలో ప్రమాదాలను నివారించే లక్ష్యంగా పని చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం దాన్ని విజయవంతంగా పూర్తి చేసి గణనీయంగా ప్రమాదాలను తగ్గించ గలిగా మన్నారు. ఆపత్కాల సమయంలో ప్రజలకు మేము న్నాం అంటూ నిమిషాల వ్యవధిలో చేరుకుని డయల్ 100 సేవలను మరింత మెరుగుపరచుకొని జిల్లా వ్యాప్తంగా మూడు నిమిషాలలోపు పోలీసులు సంఘటన స్థలాలకు చేరుకునేలా సిబ్బందికి నిరంతరంగా అవగాహనను కల్పి స్తూ మెరుగుపరచడం జరిగిందని, జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేస్తూ జిల్లాలో ఎటువంటి గంజాయి లాంటి మత్తుపదార్థాలు లభించకుండా కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు జిల్లాలో పోలీసుల ద్వారా ప్రజలకు చేసిన కార్యక్రమాలు ఈ సంవత్సరం వివిధ పాఠశాలలలో కళాశాలలో విద్యార్థుల కు ప్రజలకు మహిళల సంరక్షణకై పోలీసు వ్యవస్థ తీసుకున్న చర్యలు సైబర్ క్రైమ్ బాల్యవివాహాలు హ్యూమన్ ట్రాఫికింగ్ లాంటి అంశాలపై అవగాహనలు నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరంలో 265 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా చైల్డ్ వెల్ఫేర్ అధికారుల సహాయంతో 22 పిల్లల బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని, నూతనంగా ఈ సంవత్సరం ఆవిర్భవించిన సీఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రజలు పోగొట్టుకున్న 140012 మొబైల్ ఫోన్లో 251 తిరిగి అందజేయడం జరిగిందన్నారు.170 బ్లాక్ చేయడం జరిగిందని తెలిపారు సామాజిక మాధ్యమాల ద్వారా ఫేస్బుక్ ట్విట్టర్ ఇన్‌స్టాగ్రామ్ వాట్సాప్ ద్వారా ప్రజలు చేసిన 187 కంప్లైంట్ లను తీసుకొని పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాలో నమోదైనటువంటి కేసులు 2022 సంవత్సరంలో 2045 అయ్యాయని 2023లో 3932 కేసులు నమోదయాన్ని కోట్ల ద్వారా నిరూపణ మేజర్ కేసులు 2022లో 52 కేసులు నమోదయాయని ,2023 సంవత్సరంలో 72 కేసులు నమోదయ్యాయని, న్యాయస్థానంలో పోలీసు కేసులు రుజువైనటువంటివి 2022 సంవత్సరంలో 716 2023 సంవత్సరంలో 646 నమోదయ్యాయని, రోడ్డు ప్రమాదాల కేసుల సంఖ్య 2022లో 2007 వీటిలో మరణించిన వారు 147 మంది, గాయపడిన వ్యక్తులు 334 2023 సంవత్సరంలో 1999 113 మంది మరణించినట్లు తెలిపారు.179 మంది గాయపడ్డారని, హత్య కేసులో 2022 సంవత్సరంలో 11 నమోదయాయని, 2023 సంవత్సరంలో 9 నమోదయాయని, మహిళలపై నేరాల కేసులు 2022 సంవ త్సరంలో 95 2023 సంవత్సరానికి 60 మైనర్ బాలికలపై జరిగిన నేరాల కేసులు 2022 సంవత్సరంలో 26 కు గాను 2023 సంవత్సరంలో 23 కేసులు నమోదయ్యాయి. గంజాయి కేసులు 2022 సంవత్సరంలో ఒకటి 2023 సంవత్సరంలో రెండు కేసులు ఇద్దరు వ్యక్తులు 4.2 కేజీలు పట్టుకోవడం జరిగిందని ఆర్థిక నేరాలు 2022 సంవత్సరంలో 187 2023 సంవత్సరంలో 467 దొంగిలించబడినటువంటి నగదు ఆభరణాలు 2022లో 120 కేసులు నమోదయ్యాయని, వాటిని గుర్తించిన కేసులు 80 వాటి విలువ 7 5 9 2 7 5 0 2023 సం వత్స రంలో 137 కేసులు నమోదయ్యాయని, వాటిలో గుర్తించిన కేసులు 73 వాటి విలువ రూపాయలలో 10308419 పేకాట కేసులు 2022 సంవత్సరంలో 19 కేసులు నమోదయాన్ని 2023 సంవత్సరంలో 19 కేసులు నమోదయాయని, జిల్లా పోలీసుల కటోర శ్రమ వల్ల జిల్లాలో క్రైమ్ తక్కువైందని, రాబోయే సంవత్సరంలో మరింత నేరాల సంఖ్య తక్కువ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ,వనపర్తి సీఐ మహేశ్వర్ ,కొత్తకోట సీఐ రవిపాల్ ,ఆత్మకూరు సీఐ శ్రీ రత్నం, డీసీ ఆర్ బి ఎస్ ఐ జిల్లా ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

నాగర్‌కర్నూల్

సోమవారం | జనవరి 01, 2024 | www.navatelangana.com

టీఎస్ యూటీఎఫ్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

నేడు కొల్లాపూర్ మండల పరిధిలో గల రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాసంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు కి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం టీఎస్ యుటిఎఫ్ 2024 నూతన క్యాలెండర్ ని మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక



నవతెలంగాణ- కందనూలు

67 వ ఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్ ఉమ్మడి జిల్లా టోర్నమెంట్ కం సెలక్షన్ నిన్న మహబూబ్నగర్ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించినారు .ఈ టోర్నమెంట్ కం సెలక్షన్లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ అచ్చంపేట శ్రీజ. సోనీ. 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు. విభాగంలో మంచి ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి రేపటి నుంచి మహబూబ్నగర్ జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. మంచి నైపుణ్యం గల క్రీడాకారులు తయారుచేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి ఎంతో కృషి చేశారు. క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్ఞానేశ్వర్ ని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజు సార్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు గారు, జిల్లా ఎస్పీసీ సెక్రెటరీ ప్రసాద్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు సార్ ప్రత్యేకంగా క్రీడాకారులను అభినందించారు.

కలకత్తా సమావేశానికి హాజరైన టీఎన్జీఓ సంఘం నేతలు



నవ తెలంగాణ- కందనూలు

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలకత్తాలో 28,29,30,తేదీలలో జరిగిన మూడు రోజుల ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయస్థాయి సమావేశాలకు టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ టీఎన్జీవో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బవాండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీఓ ల సంఘం నేతలు హజరైయారు.. ఈ సమావేశాలకు సుమారుగా 29 రాష్ట్రాల ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రం నుండి 33 జిల్లాల టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో జాతీయస్థాయి సమస్యలైనటువంటి సిపిఎస్ విధానాము యొక్క రద్దు, పిఎఫ్ ఆర్ డి ఏ చట్టం రద్దు ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క రెగ్యులరైజేషన్, ఇన్కమ్ టాక్స్ పరిధి పది లక్షలకు పెంచాలనిలి తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఇట్టి తీర్మానాలను ఏకవాక్య తీర్మానంగా ప్రవేశపెట్టిన జాతీయ నాయకులకు రాష్ట్రస్థాయి, జిల్లాల అధ్యక్షులు అందరూ ఆమోదం తెలపడం జరిగింది. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బవాండ్ల వెంకటేష్, కోశాధికారి శరిఫద్దీన్, పబ్లిక్ సెక్రెటరీ సురేష్ కుమార్ ,కొల్లాపూర్ డివిజన్ యూనిట్ టీఎన్జీవో అధ్యక్షులు జీకే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ సెంట్రల్ టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ను ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు నాగర్కర్నూల్ జిల్లా టీఎన్జీవో ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

మద్యం సేవించి డ్రైవ్ చేస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ - వంగూరు



మద్యం సేవించి వాహనాలు నడుపుతే చర్యలు తప్పవని వనూరు ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు చివరి రోజు కావడంతో యువకులు కొందరు కొత్త సంవత్సరములో అడుగు పెడుతున్నాము అని సంతోషంలో జల్సాల కోసం మద్యం సేవించి వాహనాలు తీసుకొని రోడ్లపైకి వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. అర్ధరాత్రి సమయం 12 గంటలు దాటిన తర్వాత ఎవరు కూడా రోడ్ల మీద రాకూడదని సూచించారు.

ప్రజా సమస్యలపై పోరాడుతాం

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్

నవతెలంగాణ-తెలకపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజల తరఫున నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ఆలేరు చేరుకున్నవారు సిపిఐ జెండా ఎగిర వేసిన అనంతరం వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన పార్టీ దున్నేవాడిది భూమి అనే నినాదంతో తెలంగాణలో పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర సిపిఐకే దక్కిందని అన్నారు. సిపిఐ విప్లవ స్ఫూర్తితో పేద ప్రజల తరపున వారి క్షేమం కోసం అంకితభావంతో పోరాడుతుందన్నాడు ప్రపంచంలో శ్రమ ద్రోపెడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తుందన్నాడు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్ సిపిఐ తెలకపల్లి మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేశామోని ఆంజనేయులు మండల సహాయక కార్యదర్శి దేశామోని బిచ్చయ్య సీనియర్ కమ్యూనిస్టు నాయకులు అవుట ఆంజనేయులు చెంది కృష్ణయ్య చెంది రాములు తలారి రామకృష్ణ గొర్ల లింగస్వామి సాగుడమోని రాములు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించాలి

- ఈ విద్యా సంవత్సరం ఆన్‌లైన్ నిర్వహించే జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించాలి
- సైన్స్ పై మక్కువ పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే

నవతెలంగాణ కందనూలు

ఈ విద్యా సంవత్సరం జిల్లాస్థాయి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన ఆన్లైన్లో నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1వ తేదీ నుండి జనవరి 11వ తేదీ వరకు ఆన్లైన్లో అధిక సంఖ్యలో విద్యార్థులు నమోదు చేసుకునేలా చూడాలని జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలను వారివారి పాఠశాలలోనే ఏర్పాటు చేసుకొని దానికి సంబంధించిన వీడియోను(30న మించకుండా) మరియు రైట్ అప్ ను ఆన్‌లైన్‌లో %https:// forms. gle/KF5Dr38CkG52d1Ks%7లో నమోదు చేయాలన్నారు. క్రింద తెలియపరిచిన ప్రదర్శనలో నిర్వహించు అంశాల వారీగా విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల నుండి పైన తెలిపిన అంశాల నుండి ఉన్నత పాఠశాల నుండిఏవేని రెండు ప్రదర్శనలు ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఒక ప్రదర్శన తప్పకుండా ఉండాలని కలెక్టర్ గారు అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలోనే గత విద్యా సంవత్సరం ఎంపికైన 66 ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలు కూడా ఆన్లైన్లో ప్రదర్శించవలనని ఆయన సూచించారు. ఇన్స్పైర్ ప్రదర్శన కూడా ఆన్లైన్లోనే ఇన్స్పైర్ మనకు కాంపిటీషన్ యాప్ లో జనవరి 1వ తేదీ నుండి 18వ తేదీ వరకు నమోదు చేయవలెను.వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు విద్యార్థులకు సెమినార్ ను కూడా నిర్వహిస్తారని అన్నారు.



సెమినార్ అంశం: ఆరోగ్య మరియు సుస్థిరమైన భూగ్రహం కోసం- చిరుధాన్యాలు. సెమినార్ అంశమును వీడియో తీసి సిడిని డిఈవో కార్యాలయంలో సమర్పించాలన్నారు. విద్యార్థులు ఆన్లైన్ వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రదర్శనలు ప్రదర్శించేటట్టు సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.మరిన్ని వివరములకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలని కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.

ప్రధాన అంశం:

సమాజం కోసం శాస్త్ర సాంకేతిక విద్య

ఉప అంశాలు::

1. ఆరోగ్యం
2. పర్యావరణహిత జీవన విధానం
3. వ్యవసాయం
4. కమ్యూనికేషన్ మరియు రవాణా
5. గణన నైపుణ్యం

ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి జూపల్లి

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



పెంట్లవెల్లి మండల పరిధిలో గల మంచాలకట్ట, మరియు మల్లేశ్వరం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు హజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆరు గ్యారెంటీ లను అమలు చేసి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని అన్నారు.సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి లబ్దిదారునికీ ఆరు గ్యారంటీలు అందేలా చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం,మంచాల కట్ట గ్రామాల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు,మండల ప్రజా పరిషత్,మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి స్వాగతం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నవతెలంగాణ కార్యాలయంలో నవతెలంగాణ మహబూబ్‌నగర్ రీజియస్ డెస్క్ ఇంచార్జి బుర్రి భాస్కర్,సబ్ ఎడిటర్ ధనంజయ,సిబ్బంది,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్,భరత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటములనే విజయానికి మెట్లుగా మలుచు కోవాలలన్నారు. వచ్చే సంవత్సరం చెడు అలవాట్లు వదులుకుని, మంచి అలవాట్లు అలవర్చుకొవాలన్నారు. అదేవిధంగా పరిశుభ్రత పాటించాలని తెలిపారు. సందడితో జనాలు, కేకులు కొత్త దుస్తులు స్నేహితుల మధ్యన అధికారుల మధ్యన స్నేహభావం పెంపొందించుకోవాలన్నారు. ఆటపాటలతో ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నారు. భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఈశ్వర్,నందు, రాము,తదితరులు ఉన్నారు.

5న ఉచిత కంటి చికిత్స శిబిరం...

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో 05 శుక్రవారం ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు,సాధారణ పరీక్షలు,కరోణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదారేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోగులకు పై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని,కంటి ఆపరేషన్ కు అర్హులై ఉంటేనే పంపబడును. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్



నవ తెలంగాణ- కందనూలు

మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటా మన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ఇప్పటి వరకు 2023 సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 103 పిటీషన్ లు రాగా అందులో 42 లు, 4 పెట్టి కేసులు, %క్మవంజాశీఅవత్ం 55 మందిని కౌన్సెలింగ్ చేయడమైనది అదేవిధంగా 140 నిర్వహించారు. %ణవ నెలలో 16 ఫిర్యాదులు రాగా లి 2 లు, 1 బుక్ చేయనైనాది. వారి 13 మంది కి చేయనైనాదని వివరాలను వెల్లడించారు.చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు.మహిళలు సామాజిక మాధ్య మాలైన ఫేస్బుక్,వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

త్యాగానికి ప్రతిరూపం అమ్మ

- డా.వినోదినికి మశమ్మ స్మారక పురస్కారం ప్రదానం
- ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు విభాగ అదిపతి ప్రొపెసర్ కాశీం



నవతెలంగాణ- కందనూలు

అమ్మ త్యాగానికి ప్రతిరూపమని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ డా.కాశీం అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హల్ లో ఎదిరెపల్లి మశమ్మ స్మారక అవార్డును కడప యోగివేమన యూనివర్సిటీ కవయిత్రి సామాజిక ఉద్యమకారిణి డా.వినోదినికి ఎదిరెపల్లి స్మారక అవార్డును అందచేశారు.అవార్డు తో పాటు శాలువ మెమొంటో సన్మానపత్రము మరియు 20వేల నగదును ప్రోపేసర్ కాశీం సత్కరించి అందచేశారు. ఈసభకు కల్వకోల్ మద్దిలేటి సభాఅద్యకత వహించారు. మశమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి గనంగా నివాళులర్పించారు. సభలో డా.కాశీం మాట్లాడుతూ వీరుడైనా ఉద్యమకారుడైనా, శ్రామికుడైనా ప్రాణికైనా జీవరాశికైనా అమ్మ అమ్మనే ,అమ్మకు ప్రత్యామ్నాయం లేదన్నారు. అమ్మ మశమ్మైనా నాగమ్మైనా బాలమ్మైనా ఆగ్నేసమ్మైనా అమీ్మ జానైనా అమ్మనే నని రూపాలు వైరైనా బావనంతా ఒకటేనని నదినీళ్లు ఒకటేనని చనుబాల తీపి ఒకటేనని అమ్మ ఓ శ్రమ దేవతంటూ అమ్మ ప్రాదాన్యతను వివరించారు. బహుజన తల్లుల కథలు అనుబవాలు రికార్డు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అమ్మ జీవితం అంటే ఓర్పు సహనం ప్రేమ ఎన్నో కష్టాలను ఎదుర్కోంటూ మశమ్మ లాంటి తల్లులు ఎందరోతమ పిల్లలను పోషించి సమాజానికి అందించారని ఈ సమాజ మార్పుకోసం మహిళల అసమానతలు నేటికీ ఉన్నాయని బహుజనులు దళిత బహుజనుల మహిళల జీవితాలు శ్రమైక జీవనానికి ప్రతిబింబాలని అన్నారు. ఈ అవార్డు నెలకొల్పి సామాజిక మార్పుకోసం కృషిచేస్తున్న డా.వినోదినికి ఇవ్వడం సముచితమని ఆమెను అభినందించారు. అవార్డు గ్రహీత డా.వినోదిని మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వల్ల నాకు బాగ్యం ధన్యత లభించిందని నేను బావిస్తున్నానని ఆమె అభిప్రాయశపడ్డారు. తాను సామాజిక సాంఘీక దురాచారాలు అంటరానితనం నిర్మూలనకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో కృషిచేయడం జరిగిందని, ఈ జిల్లా తో తనకు ప్రత్యక్ష అనుబంధం ఉందని ఈ అవార్డుతో మరింత బాద్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ సి యస్ టి మైనారిటీ పోరం రాష్ట్ర అద్యక్షుడు జెట్టి ధర్మరాజు,హెచ్ రమేష్ బాబు విద్యావేత్త భాస్కర్ రావు,అవార్డ చైర్మెన్ ఎదిరెపల్లి కాశన్న,వహీద్ ఖాన్,కందికొండ మోహన్ ముచ్చర్ల దినకర్ వనపట్ల సుబ్బయ్య నాగవరం బాల్ రాం,ప్రతాప్ కౌటిల్య ,గుడిపల్లి నిరంజన్, దేవరపాగ ప్రభాకర్ వెంకట్ పవార్, మహమ్మద్ ఖాజ,నీరటి బాలీశ్వర్,బ్రహ్మాచారి,ఎజ్జు మల్లయ్య,ఎదిరెవల్లి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తనూరు లాఠిచార్జికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- చిత్తనూరు విథనాలు ఫ్యాక్టరీ తక్షణం రద్దు చేయాలి
- మహమ్మద్ ఖాసిం సమస్తమైన సభలో వక్తల డిమాండ్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో చింతనూర్ ప్రజలపై లాటించార్జికి బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోవాలని పలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారంఆదివారం స్థానిక టిఎఫ్‌టియు కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి అధ్యక్షతన ముమ్మద్ ఖాసిం గారి సమస్తమైన సభ జరిగింది. సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ చట్టబద్ధ పోరాటాలు నిర్వహిస్తున్న చిత్తనూరు ఎక్లస్పూర్ జిన్నారం ప్రజలపై అక్టోబర్ 22న పోలీసులు అనుమాన సంఘాలు ఆర్టీసీ చేశారని వారు ఆవేదన వెలిపించారు. ఈ లాఠి లో అనేకమంది గాయపడ్డారని, ఇప్పటికీ వైద్య సౌకర్యం లేక అనేక మంది రైతులు కూలీలు ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. ఇలాంటి చార్జ్ లోనే తీవ్రంగా గాయపడ్డ ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ ఖాసిమ్ అనే 84 సంవత్సరాల రైతు గాయపడి ఈనెల 27న మరణించాడని వారు తెలిపారు. ఆయన మరణం పోలీసులు చేసిన హత్యగాని వారు అభివర్ణించారు. ఇలాంటి చార్జికి బాధ్యులైన పోలీసులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ కంపెనీ వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఇబ్బందులు పడుతున్నారో అట్టి కంపెనీని తక్షణ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నారాయణపేట డిఎస్పి సిఐ మరికల్ ఎస్సై ఇలాంటి పాపకి బాధ్యత వహించాలని వారు తెలిపారు. చనిపోయిన కాసం కుటుంబానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని ఉద్దేశం చేస్తారని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో టిఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, కెపిఎన్‌పి ఎస్ కన్వీనర్ బండారు లక్ష్మయ్య, గోవిందు, కే ఎన్ పి ఎస్ నాయకులు నర్సప్ప, ఎమ్మార్జేసీ కన్వీనర్ హనీఫ్ అహ్మద్, ఆల్ మేవా అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, టీపీఎఫ్ నాయకులు బుచ్చారెడ్డి, బీఎస్పీ నాయకురాలు రాములమ్మ, చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి, ప్రముఖ కవులు వల్లవాపురం జనార్దన్, ఖాజా మైనద్దీన్, దేవాదానం, దళిత సంఘాల నాయకులు జంబులప్ప, వన్నాడ ఆంజనేయులు, శ్రీ పల్ల సంఘం అధ్యక్షులు ఘట్టన్న, రైతులు అల్లి సాబు,రామచందర్ , గిరిజన సంఘం నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గో వృషభ కళ్యాణ మహెూత్సవం

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో ఆదివారం అనంతశ్రీ గోశాల ట్రస్ట్ భవనంలో నిర్వహించే గో వృషభ కళ్యాణ మహెూత్సవాన్ని ట్రస్ట్ అధ్యక్షులు సౌజన్య దేశ్పాండే నిర్వహించారు. సకల దేవతామయం శ్రీ లక్ష్మీ స్వరూపం గోమాత శారదకు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపం వృషభ రాజు శ్రీ వీరంచితో కళ్యాణ మహెూత్సవం నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ కార్యదర్శి మోహన్ కులకర్ణి కోశాధికారి వంశీ మోహన్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



అయిజ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సింగిల్ విండో మాజీ మండల అధ్యక్షులు సంకాపురం రాముడు ఆద్వర్యంలో రూపొందించిన 2024 వార్షిక క్యాలెండర్‌ను అయిజ బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ఆవరణలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. దాదాపు 30000 క్యాలెండర్లను మండలం అంతట అందేలా కేసీఆర్ హయంలో సంకాపురం రాముడు చేసిన అభివృద్ధి పనులు ప్రతి ఇంటికి కనపడేలా క్యాలెండర్‌ను తయారు చేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక మండల ,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాముడన్న సైన్యం సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు మరియు తదితరులు పాల్గొని విజయ వంతం చేశారు.

వృద్ధురాలికి పరామర్శ



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని మన్నాపురం గ్రామానికి చెందిన ఊరబావి నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పరామర్శించారు. ఆమె వెంబడి లత్తిపురం వెంకట్రా మిరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, తిమోతి, జమ్మిచేడు రాము,సోల్క సవారన్న, గోవింద్ తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- బీఎస్పీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షుడు బండారి రాజు
- గట్టు మండలం యువ నాయకుడు బలిగేరా మోజెష్



గట్టు : గట్టు మండలంలో బలిగేరా నుంచి మిట్టదొడ్డి వరకు వేసిన రోడ్డు కొన్నేళ్ల నుంచి అస్తవ్యస్తంగా మారిందని బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షుడు బండారి రాజు, గట్టు మండలం యువ నాయకుడు బలిగేరా మోజెష్ ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూల్ - రాయిచుర్‌కి వెళ్లే ప్రధాన అంతరాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ రైతులు అంతరాష్ట్రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు అధ్వానంగా మారిన పట్టించుకునే నాథుడు కరువయ్యారని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే ఈ రోడ్డు మార్గంలో చాలా సార్లు ప్రయాణం చేసిన పట్టించుకోలేదని, ఈ రోడ్డు మార్గంలో మూడు రాష్ట్రాల ప్రజలు తిరుగుతున్నారు. ఈ రోడ్డు మార్గన ఉన్న పంటపొలాలు దుమ్ము, దూళి చేరి నష్టం వాటిల్లితున్న నాయకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రోడ్డు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం రోడ్లని పట్టించుకోలేదని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వెంటనే పాలకులు స్పం దించి రోడ్లను పరిశీలించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్లు ని ర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వాహన దారులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాలను అడ్డుకున్న మాచర్ల గ్రామస్తులు



గట్టు : భారీ వాహనాలతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని మండలంలోని మాచర్ల గ్రామ రైతులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మాచర్ల గ్రామంలో ఎస్సీ కాలనీ మీదుగా నెట్టెంపాడు కాలువ మీద భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని, దీంతో దళిత కాలనీ లో నివాసం ఉంటున్న వారి ఇండ్లలోకి దుమ్ము చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలా ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. కాల్వ మీద ప్రతి రోజు ఉదయం ,సాయంత్రం వాటర్ పోయాలని మాచర్ల దళితులు డిమాండ్ చేశారు. దీంతో ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడగా వాటర్ కొడతామని హామీ హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలోని డీలర్ ప్రభుదాస్ .ఏ రాజరత్నం, ఎలుకూరు నాగరాజు, నర్సింహులు, చెన్నప్ప, కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే



ఊట్కూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం చాపలి రవికుమార్ మానస వివాహానికి మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబసభ్యులు, గ్రామపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆత్మకూరు : మండలంలోని మూలమల్ల గ్రామం బీఆర్ఎస్ మండల, గ్రామ అధ్యక్షులు గడ్డం భీమన్న మాతృమూర్తి చెన్నమ్మ ఆదివారం మృతిచెంచింది. ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూరు బీఆర్ఎస్ నాయకులు ఆమె స్వగృహానికి చేరుకొని భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్‌యాదవ్ , గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో .. ఉద్యమాలకు సిద్ధం కావాలి : ఎస్ఎఫ్ఐ

- ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

నారాయణపేటటౌన్ : భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్ ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి, దమ్మిర్ కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరిలు పిలుపునిచ్చారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాకేంద్రంలో స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యా లయం దగ్గర ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి, దమ్మిర్ కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరిలు హాజరై మాట్లాడుతూ 1970లో కేరళ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని, అప్పటి నుంచి ఇప్పటివరకు గత 54 ఏళ్లుగా దేశ విద్యారంగ పరిరక్షణకు విద్యార్థుల హక్కులకు దేశంలోని ప్రజాస్వామిక శక్తులకు చేయూత ఇచ్చేందుకు నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. దేశంలోని విద్యార్థులను ఏకం చేసి విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడాన్ని ఎస్ఎఫ్ఐ తన భుజస్కందాల మీద వేసుకుందని అన్నారు. అందుకు అనుగుణంగానే దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్ఎఫ్ఐ తన గళాన్ని ఎప్పటికీ ఎత్తుతు ందని తెలి పారు. దేశానికి స్వతంత్రం వచ్చి ఏళ్లు గడిచిన కనీసం కూడు, గుడ్డ కరు వైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో సమానత్వం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు. సమ సమాజ నిర్మాణానికి ఈ దేశ స్వతంత్రానికి లౌకిక దేశంగా ఏర్పడడానికి తమ ప్రాణాలు నడిపించి విద్యార్థి ఉద్యమాన్ని నడిపిన అమరవీరులను తలుచుకొని నేటి తరం యువత భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నరేష్, పవన్ కు మార్, మండల నాయకులు బాలు, రాజు, నరసింహ, రాకేష్,శ్రీనివాస్,నరేష్,రాఘవేందర్‌లు పాల్గొన్నారు.



విద్యార్థులను ఆకట్టుకున్న మ్యాజిక్ షో





అల్లంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో వింటర్ ఫస్ట్ వేడుకల్లో భాగంగా మూడవరోజు ఆదివారం ఫన్ గేమ్స్, మ్యాజిక్ షో విద్యార్థులను ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ పీ .నాగలక్ష్మి, కెయన్ వి. రవిప్రకాశ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులకు. వినోదంతో పాటు, విజ్ఞానాన్ని, ఆహ్లాదాన్ని విద్యార్థులలో నింపే విధంగా మూడు భాగాలలో ఫన్ స్టాల్స్ ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఫన్ గేమ్స్ లో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం విద్యార్థుల కోసం మ్యాజిక్ షో, డ్యాన్సింగ్ డాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మేజీషియన్ చాంద్ భాషా విద్యార్థులను ఉల్లాసపరిచే విధంగా మ్యాజిక్ షో ను ప్రదర్శించారు. అనంతరం హైదరాబాద్ కు చెందిన డాన్సర్ చరణ్ డాన్సింగ్ డాలు అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగ లక్ష్మి, మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా మనసును ఆహ్లాదపరిచే వేడుకలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి ఉండదన్నారు.



ఊట్కూర్‌లో వికసించిన బ్రహ్మకమలం

ఊట్కూర్ : ఊట్కూర్ మండల కేంద్రంలోని మొట్కార్ వీధిలో అంగన్వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మ ప్రతాప్ రెడ్డి దంపతుల పెరట్లో బ్రహ్మకమలం వికసించింది. సంవత్సరానికి ఒకసారి మాత్రమే పువ్వు పూస్తుంది. ప్రత్యేకించి కార్తీక మాసంలో బ్రహ్మకమలం వికసిస్తుంది. పూచిన రెండు మూడు గంటల్లోనే ఈ పువ్వు నిద్రిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోనే చాలా అరుదుగా ఈ చెట్లు దర్శనమిస్తాయి. రెండేళ్ల క్రితం నర్వ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని ఆర్ఐ రాఘవేంద్ర రెడ్డి ఇంటి నుంచి తెచ్చి మొక్కను నాటామని.. పరమ శివునికి ప్రీతి ప్రదమైన బ్రహ్మ కమలం ఆదివారం తమ ఇంటి పెరట్లో పువ్వు వికసించడంతో ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు దంపతులు వెంకటేశ్వరమ్మ ప్రతాపరెడ్డి తెలిపారు.

పెంచిన మటన్ ధరను తగ్గించాలి

- మరికల్ యువక మండలి నాయకులు



మరికల్ : పెంచిన మటన్ రేటును తగ్గించాలని మరికల్ యువక మండలి డిమాండ్ చేసింది. మరికల్ మండల కేంద్రంలో డిసెంబర్ 31న మటన్ వ్యాపారస్తులు ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మటన్ రేట్లను ?అదనంగా 100గా పెంచారని మరికల్ యువక మండలి నాయకులు పేర్కొన్నారు. ఈ విషయం గ్రామ సర్పంచి గాని గ్రామస్తులకు గాని ముందుగా ఎవరికి సమాచారం ఇవ్వలేదన్నారు. మరికల్ పక్క ఊళ్లలో మటన్ కిలో రూ.600 రూపాయలు విక్రయిస్తున్నారని, మరికల్‌లో రూ.700 లకు విక్రయిస్తున్నారని అన్నారు. ఇట్టి విష యంపై మరికల్ యువక మండలి ఆధ్వర్యంలోని యువకులు వ్యాపారస్తులను నిలదీశారు. గ్రామస్తులు రేపటి నుంచి యధావిధిగా రూ.600 రూపాయలు కేజీకి చెల్లించి మటన్ తీసుకోవాలని, మటన్ వ్యాపారస్తులు కూడా రేపటి నుంచి రూ.600 రూపాయలు కేజీ అమ్మాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షులు పి రవి కిరణ్ , ప్రధాన కార్యదర్శి కాటేకొండ రాఘవేందర్, కుసూరు రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కోతకు గురైన బల్గెర కాల్వ






గట్టు : మండలంలో బల్గేర గ్రామంలో నెట్టెంపాడు పెద్ద కాలువ కు అవసరానికి మించి నీటినివిడుదల చేయడంతోనే తెగిపోయిందని బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి సునంద్ అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ కోతకు గురైందని, ఈ విధంగా పం టకి నీళ్ల అవసరం ఉన్నపుడు విడవకుండా.. అవసరం లేనప్పుడు విడుదల చేసి ల స్కర్లపై అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి సునంద్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహ రించిన వారిని సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలోని ఒక లష్కర్ లైనమెన్ పెట్టాలని డిమాండ్ చేశారు.

పరిశీలించిన నాయకులు

గట్టు మండలంలోని బలిగెర, మల్లంపల్లి గ్రామాల శివారులో 101వ ప్యాకేజీ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ తెగిపోయి నీరు వృథాగా పోతుంది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూప్రస్తుత యాసంగి సీ జన్లో సాగుచేసిన పంటలు కాపాడు కునేందుకు రైతులు నానా అవస్థలు పడు తున్నారని, ఇదే సమయంలో కాలువ తెగిపోయి నీరు వృథాగా పోతుండటం పట్ల బీజేపీ నాయకులు గత ప్రభు త్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి కాల్వకు నీటిని నిలుపుదల చేసి, మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, గట్టు మండలం అధ్యక్షు డు శివారెడ్డి , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవకు సమయం కేటాయించాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- పదవీ విరమణ పొందిన వారికీ సన్మానం



వనపర్తి రూరల్ : సమాజసేవకు సమయం కేటాయించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. ఆర్టీసీ డిపార్ట్మెంట్‌లో ఏడీసీగా ఉద్యోగ విరమణ పొందిన కావలి సాయన్న, భాగ్యమ్మ దంప తులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం సన్మానించారు. మీ కుటుంబ జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వ ర్యాలతో ఉండాలని వారిని మనస్ఫూర్తిగా ఆకాం క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కుటుంబ ఉన్నతి కోసం కృషి చేశారని, ఇకనుంచి సమాజ సేవకు తన సమయాన్ని కేటాయించాలని , మీలాంటి విశ్రాంత ఉద్యోగులు సమాజసేవకు సమయం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ రాకేష్ వేణుగోపాల్ వీరస్వామి బొబ్బిలి ప్రేమ్ కుమార్‌పెద్ద ముక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకల సందడి

ఉండవల్లి : కొత్త సంవత్సరం 2024 వేడుకల సందడి నెలకొంది. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లు, కొత్త దుస్తులు, వివిధ రకాల గ్రీటింగ్ కార్డుల కొనుగోలు కొనుగోలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా స్నేహితులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన స్నేహితులతో కల వడం సందడిగా మారింది. గతాన్ని మర్చిపోయి కొత్త సంవత్సరంలో అడు గీడుతున్న సందర్భంగా నూతన జీవితం నాంది పలికేందుకు సన్నద్ధ మయ్యారు. మండలంలో నూతన సంవత్సర సంబురాల్లో యువత, ప్రజలు ఆసక్తి కనబర్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణ పేట
సోమవారం | జనవరి 01,2024 | www.navatelangana.com

తిరుపతి వెంకన్నను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఆదివారం తిరుమల తిరుపతి వెంకన్నను దర్శించుకున్నారు. గత సంవత్సరాన్ని వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ రాష్ట్రంలోని రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అందరికీ మంచి జరగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్టు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, సుదర్శన్ రెడ్డి తదితరులు వెంకన్నను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ

- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల తరంగ్



నవతెలంగాణ-మంచాల

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే ఎస్ఎఫ్ఐ మాత్రమేనని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల తరంగ్ అన్నారు. ఆదివారం మంచాల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 54వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కా కమిటీ సభ్యులు రాజేష్, దివాకర్, తిల్లు వంశీ తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం

- గడ్డమల్లయ్యగూడ ఎంప్లాయిస్ యూనియన్ చేయూత

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని గడ్డంమల్లయ్యగూడ గ్రామానికి చెందిన యార రవి కుటుంబానికి గ్రామ ఉద్యోగుల ఆధ్వర్యంలో రూ. 25 వేలు అందజేశారు. మృతుడి భార్య మాధవి, కూతురు తేజశ్రీ, వినయ్‌లకు గ్రామ ఉద్యోగులు చేయూతనిచ్చారు. వారు బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. వారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చిన ఉద్యోగులను తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఆ కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని అన్నారు. గ్రామ ఉద్యోగులు అంతా కలిసి ఆ కుటుంబానికి చేయూతనివ్వడం పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



అధైర్యపడవద్దు అండగా ఉంటాం

- డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి
- అనారోగ్య బాధితున్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆమనగల్

ఆపద సమయంలో అధైర్యపడవద్దని ఆదుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని డీసీసీ అధికార ప్రతినిధి, కడ్తాల్ ఎంపీటీసీ సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కడ్తాల్ గ్రామంలోని మూడవ వార్డుకు చెందిన సంగీ శ్రీను అనారోగ్యంతో బాధపడుతు చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం శ్రీనును పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని అతనితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి రూ.4 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మాజీ ఎంపీటీసీ సభ్యులు గురిగల్ల లక్ష్మయ్య వార్డు సభ్యులు, నాయకులు మల్లయ్య, మంకీ శ్రీను, బిక్షపతి, జంగయ్య మహేష్, శ్రీకాంత్, నరసింహ, మహేష్, మధు, రమేష్, శేఖర్, నరసింహ, రాములు, రామకష్ణ, రమేష్, సాయి, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



రైతు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-షాద్‌నగర్

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కడియాల కుంట తాండ గ్రామానికి చెందిన పూల్య నాయక్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం పూల్యా నాయక్‌కు సంబంధించిన నాలుగు లేగా దూడలు కుక్కల దాడిలో మృత్యువాత పడటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతకుముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి ఆర్థిక సహాయం అందజేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పౌల్ట్రీ రైతులు చనిపోయిన కోళ్లను బయట పడవేయడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే కు విన్నవించారు. కార్యక్రమంలో రాజు నాయక్, తావు సింగ్, ఫుల్యా నాయక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భ్రమరంబ మల్లికార్జున స్వామి బీరప్ప కమరాతి కళ్యాణోత్సవం

నవతెలంగాణ-శంకరపల్లి

శంకర్పల్లి మండలం చిన్న శంకర్ పల్లిలో శ్రీ గొల్ల కేతమ్మ మల్లికార్జున బీరప్ప కామరాతి కళ్యాణోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణోత్సవంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి పామన భీమ్ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న మనిషి జీవితానికి ఊరట నిచ్చేది భగవంతుని కృప మాత్రమే అని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత బీరప్ప గొల్ల కేతమ్మ కళ్యాణంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతం అని భీమ్ భరత్ తెలిపారు. ఇంతటి ప్రతిష్ట కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి శాయశక్తులా అంకిత భావం తో కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. తన పై ప్రత్యేక ప్రేమ చూపించిన ఆలయ నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు ఆయన తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, చిన్న శంకర్పల్లి నాయకులు బద్దం కృష్ణ రెడ్డి, శరత్ రెడ్డి, దుర్గం వెంకటేష్, వీరా రెడ్డి,రమేష్ రెడ్డి, ఉదయ్ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, సర్పంచ్ మోహన్ రెడ్డి, సర్పంచ్ మోహన్, అశోక్ నాయక్, అందూరి పెంటయ్య ప్రశాంత్ కుమార్, అనిల్, కృష్ణ రెడ్డి, సంజయ్, నయీమ్,శ్రీకాంత్. పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవు





- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- కాంగ్రెస్ చేవెళ్ల ఇన్‌చార్జి పామేనా భీమ్ భరత్

నవతెలంగాణ-శంకరపల్లి

పేదల భూములు ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి శిక్ష పడే విధంగా ప్రజల పక్షాన నిలుస్తామని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామేనా భీమ్ భరత్ అన్నారు. శంకర్పల్లి మండలంలోని పీర్లగుట్ట భూమి చందిప్పలోని పీర్లగుట్టను ఆదివారం ఆయన గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్ల గుట్ట అని పిలవబడే ఈ భూమి మొత్తం 8- 30 ఎకరాలు ఉండగా, గతంలో ప్రభుత్వం గ్రామానికి చెందిన బుచ్చయ్యకు 1 ఎకరా భూమిని అసైన్ పట్టాగా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. మిగతా 7-30 ఎకరాల భూమి గ్రామస్తుల అవసరాల కోసం ఉపయోగపడుతుండగా అందులో దుర్గమ్మ గుడి, దర్గా, ముస్లింల సమాధులు, పశువులు నీళ్ల తాగేందుకు ప్రభుత్వం హౌస్ కట్టించడం జరిగిందని తెలిపారు. ఉన్నపలంగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇనాం దారులమనే ముసుగులో కోట్లు సంపాధించాలనే ఉద్దేశంతో ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పీర్లగుట్ట గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండి పీర్లగుట్టను ఉమ్మడి ఆస్తిగా భావించాలని సూచించారు. ఈ కుట్ర కోణం వెనుక బీఆర్ఎస్ పార్టీకి చెందిన సూత్రధారులు పాత్రధారులు ఉన్నారనే విషయం తెలిసింది. శంకర్‌పల్లి మండల స్థాయి నాయకుడు ఈ తతంగం వెనుక ఉన్నాడనే విషయం స్పష్టమవుతున్నది, అతనికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. గ్రామస్తులు భయపడాల్సిన, విచారించాల్సిన అవసరం లేదని మీకు నేనున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం లావని పట్టా, పోరంబోకు భూములపై సాగు చేస్తున్న రైతులకు పూర్తి అధికారాలు ఇవ్వమని ఉందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్ స్వప్నమోహన్, టీపీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్, నాయకులు మైసయ్య, సదానంద్ గౌడ్, దేవేందర్ రెడ్డి, శేరి అనంతరెడ్డి, ప్రశాంత్, మండల మైనార్టీల అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, కొండకల్ పెంటయ్య, కిష్టయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.





క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

- ఎస్ఐ బాల్ రామ్, డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి
- మేడిగడ్డలో ముగిసిన ఎంపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-ఆమనగల్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ బాల్ రామ్, డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని మేడిగడ్డ గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ బాల్ రామ్, నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడలు శారీరకంగా ఉత్తేజాన్ని కల్పించడంతో పాటు యువతీ యువకుల్లో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. టోర్నమెంట్ విన్నింగ్ టీం ఛత్రపతి శివాజీ టీంకు రూ.25 వేలు నగదుతో పాటు టోర్నీ అందజేసినట్టు టోర్నమెంట్ నిర్వాహకులు మల్లేష్ నాయక్ తెలిపారు. అదేవిధంగా రన్నర్ గా నిలిచిన వివేకానంద టీంకు రూ.15 వేలు నగదు, షీల్డ్ లను అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అమర్ సింగ్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, నాయకులు రవీందర్ నాయక్, రాములు, రమేష్, కిషన్ నాయక్, కృష్ణ, శంకర్ నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





చదువుతో పాటు క్రీడలు అవసరం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆటలు ఆడటం వలన స్నేహభావం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దూసకల్ ప్రీమియర్ లీగ్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి బౌలింగ్ వేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, క్రీడల వలన మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడాకారులకు ఎప్పుడు నా మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, చందు యాదవ్, రాజేందర్ రెడ్డి, యదయ్య శేఖర్, పయాజ్, సందీప్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విహార యాత్రతో విజ్ఞానం





- పలు ప్రదేశాలను, చరిత్మక ఆలయాలను సందర్శించిన క్రాంతి విద్యాలయం విద్యార్థులు

నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని క్రాంతి విద్యాలయం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయలతో కలిసి వరంగల్‌లోని చారిత్రక కట్టడాలైన రామప్ప దేవాలయం 1000 స్తంభాల గుడి, కాకతీయ కళాతోరణం, ప్రదేశాలను, పలు చారిత్మక ఆలయాలను సందర్శించారు. ఈ యాత్రతో విద్యార్థులకు వినోదంతో పాటు పుస్తకాల్లో పొందుపరిచిన చారిత్రక కట్టడాలైన ప్రదేశాలను సందర్శించడం ద్వారా విజ్ఞానాన్ని పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి ప్రదేశాలు చూపించడం ద్వారా ప్రత్యక్ష అనుభూతుని పొందడమే కాక విజ్ఞానాన్ని పొందుతారని ఉపాధ్యాయుల బృందం తెలిపింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



'గ్రామాభివృద్ధికి కృషి'

నవతెలంగాణ-షాబాద్

గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హైతాబాద్ అనుబంధ గ్రామమైన అంకుగూడలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, నాయకులు రాందేవ్, గ్రామస్తులు పాల్గోన్నారు.



ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప

నవతెలంగాణ-షాద్‌నగర్

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మార్పీ భవనంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో చాలాకాలంగా ఎంతోమంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ తమ అవసరాలకు దాచుకున్న జీపిఎఫ్ డబ్బులు, పార్ట్ ఫైనల్ మరియు సరెండర్ బిల్లులు, మెడికల్ రియంబర్స్మెంట్‌కు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగస్తులకు రావలసిన మూడు డీఏలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కాబట్టి తొందరగా మూడు డిఏలను విడుదల చేయాలని కోరారు. అనంతరం టీఎస్‌యుటిఎఫ్ ఫరఖ్ నగర్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా పి శ్రీనివాస్, అరుణ, ప్రధాన కార్యదర్శిగా ఎల్ బాలయ్య, కోశాధికారిగా సురేందర్ లను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కే వెంకటయ్య, జి శివారెడ్డి, ఎన్ నర్సింలు, మండలాల బాధ్యులు పి శేఖర్ గౌడ్, వి కృష్ణ, కే రవికుమార్, రాములు, బి కృష్ణయ్య, బి నర్సింలు, బి సత్యం, వెంకటేశ్వర్లు గౌడ్, యాదయ్య, అర్జున్, కళ్యాణి, సమత తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ వేస్తామని ప్రకటించడం హర్షణీయం

- టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎండీ అజ్మత్‌ఖాన్

నవతెలంగాణ-మంచాల



సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మెగా డీఎస్సీ వేస్తామనడం హర్షణీయమని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎండీ అజ్మత్ ఖాన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ త్వరలోనే మేఘ డీఎస్సీ వేసి ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేస్తామనడం హర్షణీయమన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం, ఉచిత విద్యుత్ అందించడం, పెండిగ్‌లో ఉన్న ప్రమోషన్లను, బదిలీలను వెంటనే చేపట్టాలని, స్కావెంజేర్‌లను నియమిస్తమనడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలు నాయక్, ఉపాధ్యక్షులు యాదయ్య మహిళ కన్వీనర్ రుభియాన, శ్యామల, జిల్లా కౌన్సిలర్ లాల గారి నాగేష్ కోశాధికారి రవీందర్ రాజు తదితరులు ఉన్నారు.



మైనార్టీల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

మైనార్టీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అసోసియేషన్ సభ్యులు తన గెలుపునకు సహకరించరన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఎన్నికల్లో ముస్లిం అసోసియేషన్‌కు హామి ఇచ్చిన విధంగా అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీ గౌడ్, అబ్దుల్ రవూఫ్, సాయిపూర్ బాల్ రెడ్డి, మసూద్, అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అతహర్, సభ్యులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

